క్లుప్తంగా

జాబ్‌మేళాకు విశేష స్పందన



దరఖాస్తులు స్వీకరిస్తున్న మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు

యాచారం: మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేషస్పందన వచ్చింది. గ్రామంలోని జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ ఆవరణలో ప్రముఖ ఎలక్ట్రానిక్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కంపెనీ ఈ జాబ్ మేళా నిర్వహించింది. దీనికి గ్రామంలోని నిరుద్యోగ యువతి, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బీఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణయాదవ్, గుండ్లపల్లి సురేందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, పాలమోని రామకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీ కార్డుల పంపిణీ



విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ చేస్తున్న దినేశ్

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలంలో ఎల్మినేడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పొగాకు దినేశ్ సొంత డబ్బులతో ఐడీ కార్డులు తయారు చేయించి అందజేశారు. ఈ కార్యక్రమంలోబీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు భిక్షపతి, ప్రధానోపాధ్యాయుడు మారోజు సుధాకర్, రమణ, ఉపాధ్యాయులు గ్యార రాజు, మహేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచలోహ విగ్రహం బహుకరణ



విగ్రహదాత నర్సింహాయాదవ్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణ సమీపంలోని అంతిరింతిరి కొండపై వెలసిన ప్రసన్నాంజనేయస్వామి దేవాలయానికి జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉప్పల నర్సింహాయాదవ్ ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహాన్ని బహుకరించారు. ఆలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ పూజారులకు విగ్రహాన్ని అందజేశారు. అనంతరం విగ్రహదాత ఉప్పల నర్సింహాయాదవ్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్‌గౌడ్, ఆంజనేయులుయాదవ్, రామచంద్రయ్య, రవి, కొండల్, మల్లేశ్, మహేశ్, శ్రీశైలం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను ఒత్తిళ్లకు గురిచేయొద్దు

పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి

షాబాద్: గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, షాబాద్ మండల అధ్యక్ష, కార్యదర్శులు డేవిడ్‌రెడ్డి, కృష్ణ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అపర్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై సూపర్‌వైజర్లు ఒత్తిడి చేస్తున్నారని, అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఈ విధంగా ఇబ్బంది పెట్టకుండా ప్రశాంత వాతావరణంలో సర్వే పూర్తిచేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్‌రెడ్డి, రామ్‌చందర్, వెంకటరమణ, పాషా తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

షాబాద్: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్‌ఆర్ హెడ్ సురేఖ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచన్‌పల్లి తండాలో ఫౌండేషన్, ఏబీవీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 70 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ మేనేజర్ భద్రయ్య, శిరీష, రమేశ్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఈత, తాటి, ఖర్జూరా మొక్కలను పెంచేందుకు కార్యాచరణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: నియోజకవర్గంలో గౌడ, కల్లుగీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంబీఏ గార్డెన్‌లో కడ్తాల్, మాడ్గుల్ మండలాలకు చెందిన చరికొండ, నాగిళ్ల, ఎక్వాయిపల్లి, మర్రిపల్లి, సెట్టిపల్లి తదితర గ్రామాలకు చెందిన కల్లుగీత కార్మికులు ఏర్పాటు చేసిన సమావేశానికి గౌడ సంఘం నాయకులతో పాటు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులు, గౌడ సంఘం నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కొన్ని రోజులుగా కల్లుగీత వృత్తి దారులు అనేక ఇక్కట్లు పడుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడారు. కల్లుగీత కార్మికుల సంక్షేమానికి తన సహాయ సహకారం ఎల్లప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. గతంలో తను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో శాసనమండలిలో కల్లుగీత కార్మికుల సమస్యలపై అనేక సార్లు సభ దృష్టికి తీసుకురావడంతో పాటు, అప్పటి మంత్రి, శాసనమండలి స్పీకర్ దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గీత వృత్తి పరిరక్షణతో పాటు, తాటి ఎక్కే క్రమంలో ప్రమాదాలకు గురికాకుండా ప్రభుత్వం, బీసీ కార్పొరేషన్ ద్వారా కాటమయ్య రక్షణ కవచాలను అందిస్తుందన్నారు. గీత వృత్తి పరిరక్షణలో భాగంగా, ప్రతీ గ్రామంలో ఈత, తాటి, ఖర్జూరా మొక్కలను పెంచేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. అదే విధంగా కల్లు గీత కార్మికులకు లైసెన్స్‌లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. గీత కార్మికులు సహితం చెడ్డపేరు తెచ్చుకోకుండా స్వచ్ఛమైన కల్లు సరఫరా చేయాలని సూచించారు. అనేక సమస్యల మధ్య, ఒడిదుడుకుల మధ్య ఈ వృత్తి నిర్వహిస్తున్న కార్మికులు, రోజు రోజుకు దూరమవుతున్నారని, వారసత్వపు వృత్తిలో పిల్లలు కొనసాగే పరిస్థితి లేదని, వారిని చదివించి గొప్ప వారిగా తీర్చి దిద్దేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా నియోజకవర్గంలో గీత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు, సంబంధిత మంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. గీత కార్మికులకు సంబంధించిన సమస్యలతో పాటు, గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు.

వినతులు..

మండల కేంద్రంలో నిర్మిస్తున్న గౌడ కమ్యూనిటీ హాలుకు నిధులు మంజూరు చేయాలని, మైసిగండి ఆలయానికి నూతన కమిటీ వేయాలని పట్టణానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు రాములుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహగౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు లాల్‌కోట రాములుగౌడ్, వెంకటయ్యగౌడ్, యాదయ్యగౌడ్, అంజయ్యగౌడ్, వెంకటేశ్, శేఖర్‌గౌడ్, సుమన్‌గౌడ్, లక్ష్మయ్య, నాయకులు హన్మానాయక్, బీక్యానాయక్, భాస్కర్‌రెడ్డి, బీచ్యానాయక్, వెంకటేశ్, జహంగీర్‌అలీ, సుధాకర్‌గౌడ్, లక్ష్మయ్య, మహేందర్, సత్యం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కల్లుగీత కార్మికులు

రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం

- డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య
- కొనుగోళ్లల్లో నిర్లక్ష్యం వద్దు
- యాచారం, మంతన్‌గౌరెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

యాచారం: ధాన్యం కొనుగోళ్లల్లో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తప్పవని డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య హెచ్చరించారు. యాచారం మండల పరిధిలోని యాచారం, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో మంగళవారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రారంభించే కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చి అమ్ముకోవాలన్నారు. నింబంధనల ప్రకారం ధాన్యం సేకరించాలని అధికారులకు సూచించారు. నాణ్యతా ప్రమాణాల పేరుతో తెచ్చిన ధాన్యాన్ని ఎండబెట్టాలని, తేమఉందంటూ ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తెస్తే సరైన మద్దతు ధర దక్కుతుందనే భరోసా రైతుల్లో కల్పించాలని అధికారులకు సూచించారు. రైతులు కూడా ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్‌కు ఏ-గ్రేడ్-రూ. 2,320, సాధారణ రకానికి రూ.2,300లుగా నిర్ణయించారన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, యాచారం పీఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, యాచారం మండల వ్యవసాయాధికారి రవినాథ్, డీసీఎంఎస్ మేనేజర్ రామకృష్ణ, రైతులు బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, కొంగళ్ల జోగిరెడ్డి, నేనావత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

నేడు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

తలకొండపల్లి: మండల పరిధిలోని రాంపూర్‌లో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే ప్రారంభించి అనంతరం ఉదయం10.30 గంటలకు స్థానిక చెరువులో చేప పిల్లలను వదులుతారని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సింగిల్‌విండో డైరెక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



యాచారం: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కొత్తకుర్మ సత్తయ్య తదితరులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఇబ్రహీంపట్నం: కరెంట్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా గురునానక్ ఫీడర్ పరిధిలో బుధవారం విద్యుత్ సరాఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడీఈ సీతారాం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఖానాపూర్, గురునానక్, సెయింట్, గురుకుల విద్యాసంస్థలకు, జేబీ వెంచర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరాఫరా ఉండదని పేర్కొన్నారు. ఈ అసౌకర్యాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని మరియపురం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆదిబట్ల విద్యుత్ శాఖ ఏఈ జయన్న తెలిపారు. 11కేవీ లైన్‌లకు చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండడంతో వాటిని తొలగించేందుకు 11 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ పేర్కొన్నారు. వైపీఆర్ఎన్‌క్లేవ్, నాదర్‌గుల్ రోడ్డు, నారయణ కాలేజీ, టీసీఎస్ ఎదురు భాగం పరిసర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించాలని ఆయన సూచించారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: తుర్కయంజాల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ మాసబ్ చెరువు ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాగర్ రెసిడెన్సీ, సాగర్ ఎన్‌క్లేవ్, రాఘవేంద్ర కాలనీ, శ్రీరామ్ నగర్, జన చైతన్య కాలనీ, సూర్య సాయి నగర్, గంగిరెడ్డి వెంచర్, శ్రీశ్రీ ఎన్‌క్లేవ్‌లలో సరఫరా నిలిపివేస్తారని ఆయన పేర్కొన్నారు.

టెడ్ ఎక్స్ అంశంపై జాతీయ సదస్సు



హాజరైన ప్రముఖులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్యాసంస్థలో టెడ్ ఎక్స్ అనే అంశంపై మంగళవారం జాతీయ సదస్సు నిర్వహించారు. టెడ్ ఎక్స్ అంటే టెక్నాలజీ, ఎంటర్‌టైన్‌మెంట్, డిజైన్, ఆన్‌లైన్, హాఫ్‌లైన్ మాధ్యమాలలో జరిగే సదస్సులని నిర్వాహకులు తెలిపారు. వివిధ రంగాల్లో ప్రముఖ వ్యక్తుల పరిచయంతోపాటు వారితో నిర్దిష్ట అంశాలపై అభిప్రాయాలను, పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి విద్యార్థులకు ఒక వేదిక అని చెప్పారు. న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ జ్యోతిర్మయితోపాటు డాక్టర్ ఆదిత్య కూచిబొట్ల, డాక్టర్ జోసన్ రంజిత్, గురునానక్ విద్యాసంస్థల ప్రతినిధులు డాక్టర్ సైని, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

అధికారులపై దాడిని ఖండిస్తున్నాం

కందుకూరు: వికారాబాద్ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులపై దాడి అప్రజాస్వామ్య చర్యగా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీకాంత్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు ఎస్.రాఘవేందర్, కార్యదర్శి పి.రాజుగౌడ్, కోశాధికారి శ్రీధర్, సభ్యులు సి.వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్టీఆర్ కాలనీ వెల్ఫేర్ భవనం ప్రారంభం



ఆరుట్లలో వెల్ఫేర్ భవనం ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

మంచాల: ఆరుట్ల గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ఎన్టీఆర్ కాలనీ వెల్ఫేర్ భవనం మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరుట్ల గ్రామంలో ఎన్టీఆర్ కాలనీ ప్రజల సౌకర్యం కోసం దాత మారగోని మాసయ్య గౌడ్ రూ.2లక్షలతో ఈ భవన నిర్మాణం చేయించారని తెలిపారు. కాలనీలో ప్రజల అవసరాలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. చదువుకున్న యువకులకు గ్రంథాలయంగా ఏర్పాటు చేసి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ అధినేత వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ పొండాల జంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీనివాస్, గుడ్డి మల్ల చంద్రయ్య, రమేష్, భాష, ఎల్లేష్, సురేష్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు షురూ



ఆదివేంకటేశ్వర స్వామి దేవాలయం

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి తుర్కయంజాల్ ఏవీనగర్‌లోని ఆదివేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమైనట్లు మేనేజింగ్ ట్రస్టీ నోముల అశోక్ గౌడ్, శైలజరాణిలు తెలిపారు. మంగళవారం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాసూత్ర బంధనం, మృత్సంగ్రహణము, పవిత్రాధివాసంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బుధవారం బాలభోగం, అధివాసహోమం, నవకలశస్నపనం, పవిత్రారోపణం, శాతుమురై, తీర్థప్రసాద గోష్ఠి, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, 14న మూల మంత్ర మూర్తి హోమం, విష్ణు సహస్రనామ పారాయణం, శ్రీమద్భగవద్గీత పారాయణ, హోమం, 15న శ్రీసూక్త హవనం, 25న కలశములతో స్నపన, పవిత్రారోహణము, పూర్ణాహుతి, మహదాశీర్వాదం, బ్రహోత్సవాల్లో భాగంగా 15వ తేదీన శ్రీవిష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాసూత్రబంధనము, అంకురారోహణము, వైనతేయపటాధివాసము, మంగళా శాసనము, 16న ఆరాధన, యాగశాల ప్రవేశము, ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ఠ, 17న ఉత్సవ మూర్తులకు పూర్ణాహుతి, 18న ప్రత్యేక పూల అలంకరణ, సాయంత్రం 6.30 గంటల నుంచి స్వామి వారి కల్యాణం, 19న అశ్వవాహనం, గ్రామోత్సవం, 20న శ్రీపుష్పయాగం, చక్రతీర్థం, దేవతోద్వాసనము, మహాపూర్ణాముతి, కుంభప్రోక్షణ రక్షా విమోచనం, 21న 108 కలశాలతో ఉత్సవాంతస్నపనము, ఉత్సవ పరిసమాప్తి వంటివి చేపట్టనున్నట్లు వారు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

బుగ్గజాతర ఏర్పాట్లలో రాజకీయం తగదు



మాట్లాడుతున్న చీరాల రమేశ్ తదితరులు

మంచాల: బుగ్గ రామ లింగేశ్వర స్వామి జాతర నిర్వహణ విషయంలో రాజకీయం చేయడం తగదని ఆరుట్లలోని ప్రతి పక్షనాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఆరుట్ల చౌరస్తాలో వారు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలకు తావు లేకుండా అన్ని వర్గాల వారిని కలుపుకొని గొప్పగా ఉత్సవాలు నిర్వహించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు దేవాదాయ శాఖ పేరుతో రాజకీయం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గత సంవత్సరం జాతరకు వచ్చిన ఆదాయ లెక్కలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఏకపక్ష నిర్ణయాలతో ముందుకు పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్షనాయకులు చీరాల రమేశ్, పున్నం రాములు, ఎం. కృష్ణ, కొండిగారా బుచ్చయ్య, మార బుగ్గరాములు, నూకం రవి, కొంగర జనార్దన్‌రెడ్డి, నూకం రాజు, వెంకట్‌రెడ్డి, కొండగారి శ్రావణ్, శేఖర్, వంశీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన నిందితులను శిక్షించాలి

- తహసీల్దార్ సునీతారెడ్డి డిమాండ్
- ఇబ్రహీంపట్నం కార్యాలయం ఎదుట నిరసన



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

ఇబ్రహీంపట్నం: వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిలపై దాడి చేసిన నిందితులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునీతారెడ్డి డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, కడా ప్రత్యేక అధికారిపై దాడులకు నిరసనగా మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ సిబ్బంది ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడారు. విధులకు అటంకపరుస్తూ కలెక్టర్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఐలు పుష్పలత, కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మధురైలో డీసీసీబీ ప్రతినిధుల పర్యటన



మధురై డీసీసీబీ వద్ద విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్

ఆమనగల్లు: మధురైలోని డీసీసీబీని మంగళవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ గంప వెంకటేశ్‌లు సందర్శించారు. మధురైలో రెండు రోజులపాటు బ్యాంకర్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సదస్సులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మధురై డీసీసీబీ, ప్రాథమిక సహకార సంఘం కార్యాలయాలను సందర్శించారు. అనంతరం డీసీసీబీ, పీఏసీఎస్‌ల పనితీరును వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే



ఆమనగల్లు: పోలెపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ మాధురి

ఆమనగల్లు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఆమనగల్లు ఎంపీడీఓ కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ వసంత సూచించారు. ఆమనగల్లు పట్టణంతో పాటు నుచ్చుగుట్ట, సాకిబండ తండాలలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వసంత, ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో ఎంపీడీఓ మాధురి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. సర్వేపై ప్రజలు అపోహలు వీడాలని, సర్వేకు సహకరించాలని వారు కోరారు. మేడిగడ్డ తండాలో కేఎస్ఆర్ యువసేన నాయకుడు విజయ్‌రాథోడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే పురపాలక సంఘం పరిధిలోని 24 వార్డుల్లో కొనసాగుతుంది. మంగళవారం తుర్కయంజాల్‌లోని 21వ వార్డు శ్రీరామ్‌నగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ కే అమరేందర్ రెడ్డి సర్వేలో పాల్గొని కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివ కుమార్‌ల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ప్రజలందరూ ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు. భవిష్యత్‌లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: రాంపూర్, చంద్రధన గ్రామాల్లో ఎంపీడీఓ శ్రీకాంత్ పర్యటించి సర్వే తీరును పరిశీలించారు. మండలంలోని 14,385 ఇండ్లకుగాను, సుమారు 3,500 పూర్తి చేసినట్లు చెప్పారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు పుష్పమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: మండల పరిధిలోని గ్రామాల్లో సర్వే ముమ్మరంగా సాగుతుంది. నాల్గో రోజు ఎన్యుమరేటర్లు ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి, కుటుంబాల సమాచారం సేకరిస్తున్నారు. ఎంపీడీఓ సుజాత ముద్విన్, చరికొండ గ్రామాల్లో పర్యటించి సర్వేను పర్యవేక్షించారు.



తుర్కయంజాల్: సర్వేలో వివరాలు నమోదు చేస్తున్న కమిషనర్ అమరేందర్ రెడ్డి



తలకొండపల్లి: చుక్కాపూర్‌లో కొనసాగుతున్న సర్వే



కడ్తాల్: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో సుజాత